వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 07 డిసెంబర్ 2023

## చదరంగం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త



వైఎస్ఆర్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలలో కడప నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీ పాఠశాలలోని విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి వారి విభాగాలలో ప్రథమ స్థానంలో విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ లక్ష్మి(10వ తరగతి), జోషిక(8వ తరగతి) విభాగాలలో మొదటి స్థానం నుంచి బంగారు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట సుబ్బమ్మ, ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాను బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలి

– జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్

రాయచోటి, డిసెంబరు 6, ప్రభాతవార్త



మిగ్‌జాం తుపాను బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని తుపాను ప్రభావిత గ్రామా లన్నింటినీ పూర్వ స్థితికి పునరుద్ధరించాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారని కలెక్టరు తెలిపారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష సమా వేశం నిర్వహించారు. అనంతరం కలెక్టరు గిరీష పీఎస్ మాట్లాడుతూ రైల్వేకోడూరు డివిజన్‌లో అరటి తోటలకు సంబంధించి నష్ట వివరాలను త్వరగా లెక్కించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. దాదాపు 7 రహదారులు కొద్దిగా దెబ్బతిన్నాయని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ కలెక్టరుకు వివరించగా వాటిని త్వరితగతిన పునరుద్ధరించాలని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్వో సత్యనారాయణ, ఎస్డీసీ శ్రీలేఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు డా॥ బి.ఆర్.అంబేద్కర్

– ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎమ్మెల్యే రవిరెడ్డి



కడప కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త

ప్రపంచ మేధావి డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం వైసీపీ కార్యా లయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి అనం తరం మాట్లాడారు. అంబేద్కర్ గొప్పదనాన్ని వివ రించి ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. విజయవాడలో 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్, డైరెక్టర్ తెలుగుపులి వెంకట సుబ్బమ్మ, వైసీపీ నాయకులు అఫ్జల్‌ఖాన్, కార్పొరేటర్ షఫీ, బండి ప్రసాద్, కె.బాబు, చాక్లెట్ గౌస్, చెన్నయ్య, సుబ్బారెడ్డి, చిగురుపాటి త్యాగరాజు, మేసా ప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా నగర అధ్యక్షులు వినోద్, చైతన్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ నాయక్, వైసీపీ జిల్లా నగర అధ్యక్షులు జాషువా, నాగరాజు, సంపత్‌కుమార్, అర్జున్, పసుపులేటి మనోజ్ కుమార్, లక్ష్మీనారాయణ, ప్రసాద్, పత్తి రాజేశ్వరి, తులసమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

కడప కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త



ఏపీ ఇంకా అభివృద్ధి చెందాలంటే మనందరి కుటుంబాలు బాగుపడాలంటే మళ్లీ జగన్ ప్రభుత్వం రావాలని ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖామంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక ఎన్జీవో కాలనీ 9వ డివిజన్ సచివాలయం-1 పరిధిలోని కార్పొరేటర్ గంగాదేవి, ఇన్‌ఛార్జి కిరణ్ ఆధ్వర్యంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందించడం జరిగిందన్నారు. అభివృద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమం అంతే ముఖ్యమని సిద్ధాంతాలతో పరిపాలన చేశానన్నారు. పేద ప్రజల కోసం రైతు భరోసా, రైతు భరోసా కేంద్రాలు, ఉచిత పంటల బీమా, ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, నాడు-నేడు, ఆరోగ్యం, ఫీజు రీఎంబర్స్‌మెంట్, అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత తదితర సంక్షేమ పథకాలు వివరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రస్తుతం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న అన్న సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గంగాదేవి, మల్లికార్జున, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, శ్రీనివాసులురెడ్డి, వెంకట సుబ్బయ్య, ప్రభు, ఇతర నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.2.70 కోట్లతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, డిసెంబర్ 6ప్రభాతవార్త:



మండలంలోని కోగటం గ్రామం ఎప్పటి నుంచో ఎలా ఉందో ఇప్పటికీ అలాగే ఉందని ఈ ఊరికి చెందిన కరుణ్‌కుమార్‌రెడ్డి, నేను ఇటీవల సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన అభివృద్ధి పనులకు రూ.2.70 కోట్లు మంజూరు చేశారని, టెండర్లు కూడా పూర్తయ్యాయని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోగటంలో ప్రధాన రోడ్డు, అన్ని వీధుల్లో డ్రైనేజి పనులు, ముస్లిం స్కిల్ డెలప్‌మెంట్ కేంద్రం నుండి, చిన్నరెడ్డిపల్లె గ్రామంలో డ్రైనేజీ పనులకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల్లో రోడ్డు, డ్రైనేజి పనులు, మూడు నెలల్లో ముస్లిం మైనార్టీలకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం నిర్మాణ పనులు పూర్తవుతాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయని అభివృద్ధిని ఇప్పుడు వైకాపా ప్రభుత్వం చేస్తుందని ప్రజలందరూ సిఎంను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యంరెడ్డి, ఉత్తమారెడ్డి, ఎన్‌సి.ఇ పుల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, రాజశేఖర్, ఆర్వీఎన్ఆర్, గండి భాస్కర్‌లు పాల్గొన్నారు.

# సిఎం దృష్టికి పంట నష్టపరిహారం

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట అర్బన్, డిసెంబరు 6 ప్రభాతవార్త

### ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా పరిహారం

### 2 వేల ఎకరాల్లో అరటి తోటలు నేలమట్టం

రాజంపేట నియోజకవర్గంలో వందలాది ఎకరాల్లో జరిగిన పంటనష్టం చూస్తే కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయని, రైతులకు ప్రభుత్వం నుంచి ప్రతిఒక్కరికి నష్టపరిహారం అందేలా చూస్తామని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మేడావారిపల్లె, వరదయ్యగారిపల్లె, పెద్దకారంపల్లె, హస్త వరం, బ్రాహ్మణపల్లె, చెర్లోపల్లె గ్రామాల్లో అరటి తోటలను ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులను పంటనష్టం గురించి ఆరా తీశారు. ఆరుగాలం కష్టం ఆవిరైపోయిందని రైతులు ఆవేదనతో చెప్పారు. నోటికాడ ముద్ద నేలపాలైందని వివరించారు. ముఖ్యంగా కరవు పరిస్థితుల నేపథ్యంలో అరటి తోటలను బిడ్డల్లా చూసుకుని కాపాడుకున్నామని, అయితే ప్రకృతి సహకరించకపోవడంతో తమ ఆశలు అడియాశలు అయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉదారంగా ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆయా గ్రామాల్లో ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మేడా రాజంపేట నియోజకవరగ ం లో 2 వేల ఎకరాల వరకు పంటనష్టం జరిగి ఉంటుందని అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు. సుమారు 90 కోట్ల దాకా పంటనష్టం జరిగిందని భావిస్తున్నారన్నారు. పంటనష్టం గురించి త్వరగా పరిహారం చూసేందుకు ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని పేర్కొన్నారు. జగన్ సర్కార్ రైతుపక్షపాత ప్రభుత్వమని, ప్రతి రైతు పంటనష్టం గురించి వివరాలు సేకరిం చాలని, ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదని వెంట వచ్చిన ఉద్యానవన విస్తరణ అధికారి పూర్ణచంద్ర, హార్టికల్చర్ అధికారి సురేష్‌రెడ్డిలను ఆదేశించారు. త్వరిత గతిన పంటనష్టం నివేదికలను రూపొందించి ప్రభుత్వానికి పంపేలా యుద్ధ ప్రాతి పదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, ఉద్యానవనశాఖ అధికా రులు సమన్వయంతో పంటనష్టం అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. కార్య క్రమంలో తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, వైకాపా నేతలు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు,

## వీక్లీ బెస్ట్‌పెర్ఫార్మెన్స్ అవార్డులు అందజేసిన ఎస్పీ

కడప క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్త

పోలీసు సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో ఇటీవల ప్రత వారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అత్యుత్తమ పని తీరు కనబరిచిన వారికి వీక్లీ బెస్ట్ పెర్‌ఫార్‌మెన్స్ అవార్డును అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ముగ్గురు సివిల్, ఒక ఏఆర్ సిబ్బందిని ఎంపిక చేసి వీక్లీ బెస్ట్ పెర్ఫార్‌మెన్స్ అవార్డులో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో నగదు రివార్డు, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. బద్వేలు పోలీసు స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి రూ.3లక్షలు నగదు స్కూటరు డిక్కీలో తీసుకెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. చాకచక్యంగా వ్యవహరించి కేసు చేధించిన ఏఎస్సై పి.రాంభూపాల్‌రెడ్డి, బద్వేలు పీఎస్ కానిస్టేబుల్ అమరేశ్వర్‌రెడ్డి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి నగదుస్వాధీనం చేసుకున్నారు. ప్రతిభ కనబరిచి జిల్లా ఎస్పీ అభినందించారు. ఐటీ కోర్ టీం ఏఎస్సై షేక్ అక్బర్ అలీని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సీఎంఓ ఫిర్యాదులు తదితర విధులను సకాలంలో ఆయా పోలీసు అధికారులకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. బాంబు డిస్పోజబుల్ టీంలో ఏఆర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సభాపతిని జిల్లా అభినందించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పక పాటిస్తూ అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.



అమీన్‌పీర్ దర్గా పీఠాధిపతితో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు



కడప నగరంలోని 19వ డివిజన్‌లోని ఎర్రముక్కపల్లెలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న కడప టిడిపి ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి, ఆర్. శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు వార్త 3లో

# ప్రజల ముందుకు యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి

### ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర

### పాదయాత్రతో టీడీపీ బలోపేతానికి కృషి





బద్వేలు ,డిసెంబర్6 ప్రభాతవార్త :

రాష్ట్ర మంత్రి స్వర్గీయ వీరారెడ్డి మనవడైన యువనేత రితేష్ కుమార్‌రెడ్డి నేటి నుంచి పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర కలసపాడు మండలం రెడ్డిపల్లె నుంచి ప్రారంభం కానుంది. నియోజకవర్గ సమస్యలను అధ్యయనం చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు యువనేతచేపట్టే ఈ పాదయాత్ర వైసీపీ నాయకులలో గుబులు పుట్టిస్తోంది. టీడీపీ కార్యకర్తలలో ఆత్మస్థైర్యం నింపేందుకు, వారిలో జోష్ నింపేలా కొనసాగే ఈ పాదయాత్రకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకుని నిర్వహించే ఈ పాదయాత్రతో ఆయన ప్రజలలో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు వైసీపీ అక్రమాలు, దౌర్జన్యాలపై ఎండగట్టనున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా చంద్రబాబు ప్రవేశపెట్టనున్న బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించనున్నారు. యువనేత పాదయాత్రతో టీడీపీ శ్రేణులలో ఉత్సాహం పెల్లుబుకుతోంది. ఇప్పటికే ఆయన రాకను ఆహ్వానిస్తూ ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. మంత్రి వీరారెడ్డి లక్షణాలను పుణికి పుచ్చుకున్న రితేష్ ఆయన బాటలోనే టీడీపీ బలోపేతానికి పూర్తి బాధ్యత తనపై వేసుకుని పార్టీ పటిష్టతకు కృషిచేస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా , రైతుల సమస్యలను గాలికొది లేయడంతో గ్రామాలలో ప్రజా సమస్యలు తిష్టవేశాయని వాటిని అధ్యయనం చేసి టీడీపీ అధికారంలోకి రాగానే పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. కలసపాడు రెడ్డిపల్లె మీదుగా ప్రారంభమై పోరుమామిళ్ల, బి.కోడూరు, కాశినాయన, బద్వేలు, అట్లూరు, గోపవరంలోని అన్ని గ్రామాలలో తిరిగేలా రూట్‌మ్యాప్ తయారు చేశారు. ప్రతి రైతు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బం దులు తెలుసుకోనున్నారు. గత టీడీపీ పాలనలో, తర్వాత వచ్చిన వైసీపీ పాలనకు తేడాను గమనించి ప్రజలకు టీడీపీ ద్వారా లబ్ధి పొందిన విధానాన్ని తెలియ జేసి, వైసీపీతో ఎదుర్కొంటున్న ఇబ్బందలను తెలుసుకోవడమే లక్ష్యాంగా ప్రజలలోకి వెళ్లనున్నారు.

# రైతులకు ఎల్లవేళలా తోడుగా నిలుద్దాం

– వ్యవసాయాధికారుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, డిసెంబరు 6, ప్రభాతవార్త



రైతులకు ఎల్లవేళలా తోడుగా నిలుద్దామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటిలోని తన కార్యాలయంలో నియోజకవర్గంలోని వ్యవసాయ శాఖ ఏడీలు, అన్ని మండలాల వ్యవసాయశాఖాధికారులతోనూ ఉద్యాన వనశాఖాధి కారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం, ఇన్‌ఫుట్ సబ్సిడీలు అందేలా చూడాలన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి రైతులకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన నియోజకవర్గంలోని ఆరు మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏడీఏ శ్రీలత, లక్కిరెడ్డిపల్లె ఏడీఏ జయరాణి, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బీసీ నాయకుడు వల్లపు రమేష్, కౌన్సిలర్ కసింరెడ్డి వెంకట నరసింహారెడ్డి, ఆరు మండలాల వ్యవసాయాధికారులు, రెండు డివిజన్ల ఉద్యాన వన శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అవినీతి మరకలు అంటించే ప్రయత్నం టిడిపికి తగదు

వార్త 3లో

## వృద్దులకు దుస్తులు పంపిణీ




జమ్మలమడుగు, డిసెంబరు 6, ప్రభాతవార్త:

పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డా.గీత తోమస్‌రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి ఎల్.ప్రసాద్‌రెడ్డి పొన్నతోట విచారణలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 145 మంది వృద్దులకు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. గత 20 సంవత్సరాలుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం విశేషం. కార్యక్రమానికి పొన్నతోట విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ రాజన్న, విచారణలోని గ్రామాల నుంచి వచ్చిన వృద్దులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

కడప కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:




బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో బుధవారం కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని భారత రత్న డా.బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. అణగారిన వర్గాల వారికి విద్య, వైద్యం, రాజకీయాలలో అడుగులు వేస్తూ రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్నారన్నారు. అంబేద్కర్ అందరి ఆత్మబంధువని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నటరాజు, లక్షుమయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

దువ్వూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త:



స్థానిక తెలుగు గంగ బంగ్లాలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, వివిధ వర్గాల ప్రజలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగం ద్వారా దళితులకు, బహుజనులకు పలు హక్కులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఎస్పీ అధ్యక్షులు జయరాజు, లక్షుమయ్య పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



సంబేపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించామని మండల అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీలక్ష్మీ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర వివిధ క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులను సచివాల యాలకు అందజేశారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. తొలుత తాలూకా స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో క్రీడలు జరుగుతా యని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, మండల ప్రత్యేక అధికారి సావిత్రి, కడప డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్‌రెడ్డి, శెట్టిపల్లె శ్రీనాథ్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఏపీఎం సంజీవ రాజు, వడ్డీ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పాత బస్టాండు వద్ద గల డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బుధవారం బీజేపీ సీనియర్ నాయకులు చలపతిరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ గొప్పదనాన్ని వివరించారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్‌టీ మోర్చా నాయకుడు పట్టణ అధ్యక్షులు ఈశ్వరయ్య, పట్టణ ఎస్సీ మోర్చా పట్టణ కార్యదర్శి వెంకట నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సమాఖ్య ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి




ప్రొద్దుటూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ జయంతి సందర్భంగా బీసీ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక నందిని క్లాత్ మార్కెట్లో ఉన్న కార్యా లయంలో బుధవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సందు శివ నారాయణ, గొడుగు గురప్ప, బడబాగ్ని వెంకటరమణ రాజు, జింకా జయప్రకాష్, జింకా రాజశేఖర్, కాలే దేవానంద్, ఉట్టి తిరుపతయ్య, కేతు రామసుబ్బయ్య, దొడ్ల లక్ష్మన్న, మహమ్మద్ అలీ, కత్తి విజయ్ కుమార్, బడబాగ్ని రమేష్ రాజు, డి పుల్లయ్య బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అనలాగ్ వెయిఫింగ్ స్కేల్ (మదర్ అండ్ చైల్డ్) డిస్ట్రిబ్యూషన్ డీటెయిల్స్ పంపిణీ



రాయచోటి రూరల్, డిసెంబరు 6, ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు అనలాగ్ వెయిఫింగ్ స్కేల్ (మదర్ అండ్ చైల్డ్) డిస్ట్రిబ్యూషన్ డీటెయిల్స్ ఐసీడీఎస్ సీడీపీవో దేవుళ్ల శశికళ బుధవారం 233 బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పట్రా కులస్తులకు కులగణన జాబితాలో చేర్చాలి



బ్రహ్మంగారిమఠం, డిసెంబర్6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కులగణన కార్యక్రమంలో పట్రా కులస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలో చేర్చాలని ఎంపీడీవో వెంగమునిరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, డిప్యూటి తహశీల్దారు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యంలకు కు వినతిపత్రాన్ని రాష్ట్ర పట్రా సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూనపులి రాజా నాయుడు, రాష్ట్ర కమిటి కోశాది. కారి సారే రామానాయుడు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పట్రాకులస్తులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా రని, దాదాపు 40 సంవత్సరాల తర్వాత జరిగే ఈ కుల గణన కార్యక్రమంలో ప్రతి ఒక్క పట్రా కులస్థుడు తమ కులాన్ని ప్రభుత్వ అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని అధికారులు కూడా నిశితంగా పరిశీలించి నమోదు చేయాలని ఇందులో భాగంగానే మండలంలోని సోమిరెడ్డిపల్లె, రేకలకుంట, డీ.నేలటూరు పంచాయతీలలోని పట్రాకులస్తులను అధికారులు కలిసి నివేదికను ప్రభుత్వానికి పంపాలని వారు కోరారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకోసం కృషిచేద్దాం



బ్రహ్మంగారిమఠం ,డిసెంబర్6 ప్రభాతవార్త :

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ప్రభుత్వ కార్యా లయాల సముదాయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనలో ప్రధాన భూమికను పోషించి నూతన సమాజ నిర్మాణానికి పునాదిని వేసిన ప్రతిభాశాలి అంబేద్కర్ అని , నేటికి దేశంలో కులవివక్షత కొనసాగుతోందని, వ్యవస్థలో మార్పుకోసం యువత, విద్యార్థిలోకం చైతన్యవంతం కావాలని అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దిశదిశలను చూపిన స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్ అని ఆయన అడుగుజాడలలో కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్, ఎన్ఎస్‌పీ మండల కో కన్వీనర్ నారాయణ, జిల్లా యువజన నాయ కులు క్రిష్ణ, చలపతి, ఆంజనేయులు, రసూల్, సుబ్బారావు, తెలుగు అధ్యాపకులు చంద్రశేఖర్, రవిబాబు, రామాంజనేయులు, చంద్ర ఓబుళరెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూడిక తీసి రైతులకు నీరు అందిస్తాం

రాజుపాళెం, డిశంబరు06, ప్రభాతవార్త

మండల పరిధిలోని మైలవరం కాలువలలో పేరుకు పోయిన పూడికను తొలగించి రైతులకు సకాలంలో నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సూచన మేరకు త్వరలో ఆపనులు చేయుటకు ప్రణాళికలను రూపొందించుతున్నట్లు ఎంపిడిఓ వెంకటరెడ్డి, ఏపిఓ లక్ష్మీనారాయణ బుదవారం ఓ ప్రకటనలతో తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి జిల్లా కలెక్టర్ విజయరామరాజును కలిసిన సందర్భంగా ఈఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్న క్రమంలో మైలవరం జలాశం నీరు ఆవశ్యకత, నీరు విడుదలతో రైతులకు జరిగిన ప్రయోజనం సాగుచేసిన పంటలకు ప్రాణం పోసిన సమయంలో ఎమ్మెల్యే రైతులతో కలిసి కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపి మెట్ట ప్రాంతం రైతులకు మైలవరం నీరు సకాలంలో అందించాలంటే పేరుకు పోయిన పూడికను తొలగించాలని ఎమ్మెల్యే రాచమల్లు కోరటంతో ఆపనిని డ్వామా ప్రాజెక్టుడైరెక్టర్ యధుభూషణరెడ్డికి ఆదేశించిన క్రమంలో ఆయన ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజుపాళెం, ప్రొద్దుటూరు మండలాల ఉపాధిహామి అధికారులకు అప్పగించి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని కలిసి ఆయన తెలిపిన పనులను చేపట్టుటకు ప్రణాళికలను తయారు చేయాలని ఆదేశించటం జరిగినది. ఈక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లును ఉపాధిహామి అధికారులు కలిసి సమయంలో ఎమ్మెల్యే తెలిపిన టంగుటూరు, వెలవలి, గోపవరం, బ్రాంచ్ మైలవరం కాలువలలో పూడిక తీయు పనులకు ఉపాధిహామి పథకంలో ప్రాధాన్యతనిచ్చి రైతులకు సాగునీరు సకాలంలో చూడాలని ఆదేశించిన ప్రకారం ఆయా పనులను చేయుటకు ప్రణాళిలలను రూపొందించి త్వరలో పనులు చేపడతామని ఉపాధి హామి అధికారులు తెలిపారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోవాలి:ఎస్ఐ

చాపాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త;

లోక్‌అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాని ఎస్ఐ మైనుద్దీన్ అన్నారు. మంగ్లవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఈ నెల 9 న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్వర న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పాజిటివ్ మైండుతో ఆలోచించాలన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పలు రకాలైన కేసులను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యేపై అవినీతి మరకలు అంటించే ప్రయత్నం టిడిపికి తగదు



వైసీపీ మహిళా నేతలు జింకా విజయలక్ష్మి కోనేటి సునంద

ప్రొద్దుటూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గత నాలుగున్నర సంవత్సర కాలం గా జరిగిన అభివృద్ధిని చూసి విమ ర్శించే ధైర్యం చేయక ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డిపై వ్యక్తి గత విమర్శలు చేస్తూ అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేయడం టీడీపీ నాయకులకు తగదని రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ చైర్పర్సన్ జింకా విజయలక్ష్మి వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద పేర్కొన్నారు. బుధవారం స్థానిక రాచమల్లు వారి రాజన్న భోజనం క్యాంటీన్ ఆవరణలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దు టూరు అభివృద్ధిపై టీడీపీ నాయ కులు విమర్శించేదేమి లేక ఎమ్మెల్యే రాచమల్లు పై వ్యక్తిగత దూషణలు చేస్తూ 2500 కోట్లు అవినీతి సొమ్ము సంపాదించారని ఆరోపించడానికి వారు తీవ్రంగా ఖండించారు. నిత్యం ప్రజా సంక్షేమం నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలతో మమేకమైన వ్యక్తి ఎమ్మెల్యే రాచమల్లు అని తెలిపారు. కేవలం ఎమ్మెల్యే సోద రుడు కిరణ్ కుమార్ రెడ్డి చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సంపాదించిన సొమ్మే తప్ప ఎలాంటి అవినీతికి పాల్పడలే దని ప్రజలుకు అందరికి తెలుసు అన్నారు కానీ ప్రతిపక్ష నాయకులకు విమర్శించ డానికి అవకాశం లేని కారణంగా ఎమ్మెల్యేపై అవనీతి ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రతిపక్ష నాయకులు ఆరోపించిన విధంగా 2500 కోట్లు సంపాదించి ఉంటే గురువారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దగ్గరకు 150 కోట్లు తీసుకువచ్చి మిగిలిన సొమ్మును వారే స్వాధీనం చేసుకోవాలని సవాల్ విసిరారు. కేవలం ఉనికి కోసమే టీడీపీ నాయకుల ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తూనారని విమర్శించారు రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు టీడీపీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు ఈ సమా వేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైసీపీ మహిళా నేత గుమ్మల్ల పద్మా రెడ్డిలు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దటూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయులని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి కొనియా డారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా నికి వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగుతున్న భారతదేశ రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ను సంవ త్సరములో మూడు రోజులు కాకుండా నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో మానవుల జీవన విదానాన్ని కొనసాగించడానికి ప్రదాన కారకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలు తిరిగి ఆయా దేశాలలోని ప్రజా స్వామ్య విలువలను గుర్తించి వాటిని పరిగనలోకి తీసుకొని భారతదేశ పౌరుల జీవన విదానాన్ని సుఖ సంతోషా లతో జీవించేలా నిర్ధారించి రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి కౌన్సిలర్లు కమల్ భాష సత్యం వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు ప్రొద్దుటూరు మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిటాల దస్తగిరి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుదాకర్ మాదిగ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోసా మనోహర్ వైసీపీ నాయకులు ఎద్దుల రాయపరెడ్డి బీసీ నాయకులు కంబం వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగా నిర్మాత అంబేద్కర్‌కు ఘనమైన నివాళి

ప్రొద్దుటూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత, ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జైభీమ్ రావ్ భారత పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లె రమేష్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ఆశయాలకు అనుగుణంగా జీవనం కొనసాగించాలని పేర్కొన్నారు. కార్య క్రమంలో పల్లె సురేష్, కె.ఓబులేసు, కత్తి.ఓబులేసు, నరసింహులు, తీట్ల ప్రవీణ్, రమేష్, పుల్లయ్య, శ్రీనివాసులు, కుల్లాయప్ప, ఎరికలయ్య, సుబ్బారాయుడు, మేరేసుబాబు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాల రూపకల్పనే ప్రధాన లక్ష్యం




గోపవరం, డిసెంబర్ 6 ప్రభాతవార్త;

మౌళిక సదుపాయాల రూపకల్పనే ప్రధాన లక్ష్యం అని ఎంఎస్‌ఓ నాగరాజ, ఈఓపిఆర్‌డి షేక్‌హసీనా, కార్యదర్శి విజయకుమార్‌లు పేర్కొన్నారు. గోపవరం సచివాలయంలో బుదవారం విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపట్ల ప్రతి ఒక్కరూ అవగాహనను పెంపొందించు కోవాలన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్పంచ్ వెంకటలక్షుమ్మ ఆధ్యక్షతన ఈ కార్య క్రమం జరిగింది. అయితే ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలం దీస్తూన్న కార్యదర్శి విజయకుమార్‌కు ప్రజలనుంచి ప్రత్యేకఅభినందనలు లభించడం ప్రత్యేకాంశం, మిగిలిన కార్యదర్శులందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధికి సహకరించాలని మండల ప్రజలు కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, పార్వతమ్మ, ఏఓ అరవిందనాయక్, హెల్తుసూపర్‌వైజర్ శివరామి రెడ్డి, పాల్గొన్నారు.

## యశ్వంతి స్కూల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కడప వైద్యవిభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త

ఏపీ దళిత మిత్ర సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని తిలక్‌నగర్ యశ్వంతి పాఠశాలలో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులు



కడప వైద్యవిభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ప్రంచ మేధావి అగ్రగన్యులని భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సమాచార హక్కు ఛైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ల నరసింహులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మధు రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు నాగరాణి, గౌరి, జిల్లా మైనార్టీ వైస్ ఛైర్మన్ అబ్దుల్ రసూల్, చింతకొమ్మదిన్నె మండల అధ్యక్షులు జయకృష్ణ, హరిప్రసాద్, సూర్యుడు, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



కడప వైద్యవిభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త

భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి బుధవారం కడప కలెక్టరు కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆ మహనీయుని సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, లోహియా నగర్ బాషా, ఆలంఖాన్‌పల్లె గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీనుల విందుగా కవితా మహోత్సవం



పోరుమామిళ్ళ రూరల్, డిజెంబర్ 6ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ రాయలచెరువు గట్టుపై వెలసిన భైరవేశ్వరస్వామి సన్నిధిలో రమ్యమైన కవన, కవితా మహోత్సవం వీనుల విందుగ జరిగింది. రాయల సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఆర్.వి. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కవితా మహోత్సవంలో మొల్ల సాహితీపీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు, పుట్టపర్తి సాహితీ పీఠం అధ్యక్షులు జింక సుబ్రమణ్యం వీరి ఇరివురి ఆధ్వర్యంలో నవరత్న కవి పండితులు పాల్గొన్నారు. గొంటు గోవింద్ కుందారపు గురుమూర్తి, నూనె శ్రీనివాసులు, రామకృష్ణయ్య, సుబ్బారెడ్డి, చెన్నరెడ్డి, నాగసుబ్బయ్య, బొల్లు రామ్మోహన్, తుపాకుల శ్రీనివాసులు కవితాగానం చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనుమల సుధాకర్, ఆప్కోస్ డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. వచ్చిన ఆహుతులు అంతా చెరువుకట్ట ప్రాముఖ్యతను రాయలవారి ప్రచారంజక పరిపాలన ప్రాముఖ్యతను తెలుసుకొన్నారు. కవులందరినీ రాయల సేవా సమితి అధ్యక్షులు రుద్రవం వెంకటేశ్వర్లు, బాలచంద్ర, వెంకటసుబ్బయ్య తదితరులు ఘనంగా సన్మానించారు.

అసర్ల గంగమ్మ దేవాలయం
గోరాన్ చెరువు (గ్రా), గాలివీడు మం॥ అన్నమయ్యజిల్లా
e-Procurement Tender NIT No P1/COE/1430/2023 Dt. 15.11.2023
దేవాలయ పునర్నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది.
వివరములకు https://tender.eprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
దాసరి చిన్నరెడ్డి, ఆలయ ధర్మకర్త
శ్రీ అసర్ల గంగమ్మ దేవాలయం, 6305746660

# కులగణన సర్వే సమర్థవంతంగా నిర్వహించాలి



కలికిరి, డిసెంబరు 6, ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీలలో కులగణన సర్వే సంబంధిత అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీవో గంగయ్యలు సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కులగణన సర్వేపై అధికారులతో తహసీల్దార్, ఎంపీడీవోలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు భాగ్యలత మాట్లాడుతూ అధికారులు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాల సేకరణలో జాగ్రత్తలు పాటించి వివరాలు నమోదు చేయాలన్నారు. వివరాలు సేకరించే సమయంలో కుటుంబ సభ్యుల మనసు గాయపడేలా అధికారులు వ్యవహరించకూడదని తహసీల్దారు సూచించారు. ఎంపీడీవో గంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన కులగణన సర్వేపై ఏ అధికారి అయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా కులగణన సర్వేని పర్యవేక్షించేందుకు పంచాయతీల వారీగా అధికారులను నియమించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, ఎంపీడీవో కార్యాలయ ఏవో వేమ నారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కలికిరి, డిసెంబరు 6, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో బుధవారం భారత రాజ్యాంగ రచయిత డా.బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను వివిధ సంఘాల నాయకులు, అధికారులు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, ఎంపీడీవో గంగయ్యలు బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే తహసీల్దారఉ కార్యాలయంలో తహసీల్దారు భాగ్యలత ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కలికిరి మండలం అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూజలు నిర్వహించి నివాళి అర్పించారు. మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

## కర్నూల్‌లో జరిగే సదస్సును విజయవంతం చేయండి



మదనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

ఆటోవర్కర్స్ సమస్యల పరిష్కార నిమిత్తం ఈనెల 9న కర్నూల్‌లో జరిగే రాయలసీమ జిల్లాల సదస్సును విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, రెడ్డప్పలు కోరారు. బుధవారం మార్కెట్‌యార్డు ఆటోస్టాండ్ వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో రంగంలో పనిచేస్తున్న కార్మికులకు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అపరాధం రుసుం రేట్లతో మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి చేపట్టే సదస్సుకు ఆటో డ్రైవర్లు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాదర్‌బాషా, తిరుమల, రవి, బాలాజి, అంజి, మురళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంట పరిహారాన్ని తక్షణం మంజూరు చేయండి

మాజీ ఎమ్మెల్యే రమేష్



మదనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

తుఫాన్ తాకిడితో దెబ్బతిన్న పంటలకు పరిహారాన్ని రైతులకు వెంటనే మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం రూరల్ మండలంలోని పలు ప్రాంతాలతో పాటు నిమ్మనపల్లె మండలంలో దెబ్బతిన్న వరిపంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి చేతికొచ్చిన వరిపంట పూర్తిగా దెబ్బతిందన్నారు. నియోజకవర్గంలో సుమారు 700 ఎకరాలకు పైగా వరిపంట దెబ్బతిందన్నారు. దీంతో పాటు టమోటా, కూరగాయాల పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారుల ద్వారా పంటనష్టాన్ని సర్వే చేసి తక్షణం రైతులకు పరిహారం అందజేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంటరమణ, రెడ్డప్పరెడ్డి, మునిరత్నం, మల్లికార్జున, శ్రీనివాసులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

రామసముద్రం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి మండలంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో జడ్పిటిసి రామచంద్రారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు అధ్యక్షులు అంబరీష్, ఎంఆర్‌పిఎస్ రాజేష్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు క్రిష్ణప్ప, సుధాకర్, అయ్యప్ప, వెంకటప్ప, శివ, నాయకులు, అంబేద్కర్ యువసేన పాల్గొన్నారు.

## నేడు ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సు

మదనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

పట్టణంలోని అన్నమయ్యసర్కిల్‌లో టిడిపి కార్యాలయంలో గురువారం ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు టిడిపి మైనార్టీ నాయకులు షేక్ లతీఫ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు మదనపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అధ్యక్షతన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముస్లిం మైనార్టీలు అందరూ, టిడిపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ముఖ్యమంత్రిగా మళ్ళీ జగన్‌ను ఆశీర్వదించండి

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని తట్టివారిపల్లె సచివాలయ పరిధి వెంకప్పకోట, కొత్తవారిపల్లె-2, దుబ్బిగానిపల్లె సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యేనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మంచి జరిగి ఉంటేనే మళ్లీ వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నిరుపేదల సంక్షేమం కోసం వైకాపా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం మున్సిపాలిటి పరిధిలోని అప్పారావువీధి 18వ వార్డు సచివాలయం, దొంతిలేవుట్ 28వ వార్డు సచివాలయ పరిధిలో జరిగిన వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సంక్షేమ పథకాల బోర్డును సచివాలయాల్లో ఆవిష్కరించారు. అనంతరం వైకాపా జెండాను ఆవిష్కరించి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు వసీం, మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్‌వి.శివారెడ్డి, వైకాపా నాయకులు తట్టి శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి రెడ్డమ్మ, వివిధశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## కులగణనపై అవగాహన సదస్సు



రామసముద్రం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నారాయణ స్వామి బుధవారం కులగణనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 10నుండి గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు సాయంతో కులగణనపై చేపట్టాలన్నారు. పూర్తి సమాచారం సేకరణ తరువాత కుటుంబసభ్యులలో ఒకరు, నిర్దేశించిన సచివాలయ సిబ్బంది ఒకరు ఆ కుటుంబ పరిధిలోని గ్రామ వాలంటీర్లు వేలిముద్రలు వేసి ఇంటి కులగణన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దైవరాజన్, ఈఓఆర్‌డి, డిటి పలువురు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి



పీలేరు, డిసెంబరు 06 ప్రభాతవార్తః

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు మలితోటి నరేష్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67 వవర్ధంతి ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత జనబాంధవుడు మహిళలకు సాధికారత శూద్రులకు రాజ్యాధికారం , ప్రసాదించిన ఘనుడు దళిత జీనోద్దారకుడు అహర్నిశలు ఈదేశ భవిష్యత్తుకై కషి సల్పి ఈదేశ ప్రజల మాన ప్రాణాలకు అవమానకరంగా నిలిచిన మనువాదాన్ని తగులబెట్టి భారత ప్రజలందరికి స్వేచ్ఛ సమానత్వం ప్రసాదించిన మహోన్నత వ్యక్తి దర్శినికుడు జాతీయ నాయకులు భారతరాజ్యాంగ నిర్మాత రిజర్వ్ బ్యాంకు స్థాపనకు మార్గదర్శి లౌకిక రాజ్యాంగం ద్వారా హిందూ ముస్లీం క్రైస్తవ తదితర మతాల స్వేచ్ఛను కాపాడిన వ్యక్తి ఆధునిక భారతజాతిపిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నేడు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజలిదేవి, గులాబ్‌జాన్, మాధవి, స్వర్ణలత, ఉదయ, లిఖిత, కీర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి

పీలేరు, డిసెంబరు 06 ప్రభాతవార్తః



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణ్‌కుమార్, బాస్ కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, ముస్లీం జేఏసీ నాయకులు షేక్ అమీరుల్లా మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ప్రపంచంలోని పేద ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన పోరాటయోధులు భారతదేశంలో వేల ఏళ్లుగా కొనసాగుతున్న అనాగరిక వ్యవస్థపై అంతర్జాతీయ వేదలికపై గల మెత్తిన మేధావి కుల, మతాల పేరుతో మనువాదులు ఈదేశ మూల నివాసులపై సాగించిన అరాచకాలు అణచివేతలపై తిరుగుబాటు చేసిన ఉద్యమ దీరుడు ఆయన జీవిత చరిత చూస్తే ఈదేశంలో ఎందరో ప్రజలు హక్కుల కోసం ఎన్నో వర్గాల ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప మానవతావాది తన జీవితాన్ని పీడిత ప్రజల హక్కుల సాధనకోసం అంకితం చేసి తన సర్వస్వం కోల్పోయి మనకు హక్కులను సాధించి పెట్టిన త్యాగజనుడు తను చేసిన పోరాటాల అనుభవంతో ప్రతి కులానికి ప్రతి మతానికి ప్రతి వర్గానికి సంస్కతికి గుర్తింపునిచ్చిన మహోన్నత వ్యక్తి మహామేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి సుభాష్, మల్లికార్జున, గట్టప్ప, ద్వారకనాథ్, జిల్లా నాయకులు కష్ణయ్య, గురునాధం, విజయ్‌కుమార్, రెడ్డెయ్య, రాజేశ్వరి, సురేంద్ర, మల్లికార్జున, రాజమ్మ, ఆనంద, రవీంద్ర, లోకనాధం, శివసాయి. విజయకుమార్, రామమూర్తి, విజయలక్ష్మి, షర్మిల, నాగేంద్ర , రమణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు

పీలేరు, డిసెంబరు 06 ప్రభాతవార్తః 6

ఏపీసీఆర్‌పీఎఫ్ అధ్యక్షులు తిరుపాల్ ఆదేశాల మేరకు కేవి.పల్లె జడ్పీహెచ్ఎస్ నందు పర్యవరణ పరిరక్షణ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా హెచ్ఎం వెంకటరమణ ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్‌లో వాటర్‌ప్లాంటు మరమ్మతు ఉండేది. ఏపీసీఆర్‌పీఎఫ్ ముఖ్యంగా బేటీ బచావో బేటీ పడావో, ప్లాస్టిక్ నిర్మూలిద్దాం, పర్యావరణం కాపాడుదాం క్రమశిక్షణతో విద్యార్థుల మెలగాలని ఈ సదస్సులో రాయలసీమ జోన్ దర్బార్‌బాష, ఛైర్మన్ నాగరాజ, కరీముల్లా, ఫాజిల్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిశువులకు విటమిన్ ఏ ద్రావణం ఆవశ్యకతపై అవగాహన

పీలేరు, డిసెంబరు 06 ప్రభాతవార్తః



కావలిపల్లె హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో నిర్వహించిన శిశువులకు విటమిన్ ఏ ద్రావణం ఆవశ్యకత అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మీబిడ్డ కంటి ఆరోగ్యం మీ చేతుల్లో ఉందని డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ తల్లులకు సూచించారు. జ్ఞానేంద్రియాలలో కళ్లు అతి విలువైంది. పిల్లలు చక్కటి కంటి దష్టికి విటమిన్ ఏ సమద్ధిగా ఉండే అదనపు ఆహారాన్ని ఆరు నెలల నుంచే ఇవ్వాలన్నారు. పిల్లల్లో విటమిన్ ఏ లోపం తీవ్రమైనప్పుడు కంటి చూపు పూర్తిగా దెబ్బతిని గుడ్డితనానికి దారితీస్తుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే విటమిన్ ఏ ద్రవాన్ని బిడ్డ కు పదవ నెల నుంచి ప్రతి ఆరు నెలలకు ఓసారి ఐదు సంవత్సరాల వరకు వేయించడంతో పాటు విటమిన్ ఏలభ్యమయ్యే వెన్న, నెయ్యి, గుడ్ల కాలేయం, చేపలు, తాజా ముదురు ఆకుపచ్చ రంగు ఆకుకూరలు, మామిడి, బొప్పాయి. క్యారెట్, గుమ్మడి తదితర ఆహారపదార్థాలు తీసుకోవాలని ప్రతి అంగన్‌వాడీ సెంటర్లలో ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కొండయ్య, లక్ష్మీ, సౌజన్య, ఆశ కార్యకర్తలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఓటర్లజాబితాపైబిఎల్‌వోలకు సూచనలు

ఈఆర్వో రాఘవేంద్ర



పెద్దమండ్యం డిసెంబర్ 6 ప్రభాతవార్త

ఓటర్లజాబితాపై మండలంలోని బిఎల్‌వోలతో బుధవారం తంబళ్ళపల్లె ఈఆర్వో సమీక్షాసమావేశం నిర్వహించారు.ఓటరుజాబితిలో ఎలాంటి తప్పులు అవకతవకులు లేకుండా సజావుగాచేపట్టాలనిసూచించారు. మరణించిన వారు, డబుల్ ఎంట్రీలు తొలగించాలన్నారు. మార్పులుచేర్పులు పారం6-7ల గురించి వివరించారు. ఈనెల9వతేదీవరకూ చివరిఅవకాశం ఉంటుందని కొత్తఓటర్లు 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటర్లుగా పేర్లును నమోదుచేయాలని సూచించారు. అర్హులైన వారిఓట్లను తొలగించినా ఓటరునమోదులో జాప్యం చేసినా బిఎల్‌వోలేబాధ్యతలు వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు, కార్యదర్శులు, తాసీల్దార్‌రాము, ఈవోఆర్డీజనార్దన పాల్గొన్నారు.

## నేడు మిట్స్‌లో అంతర్జాతీయ సదస్సు

తైవాన్,జర్మని ప్రొపెసర్లు రాక

కురబలకోట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



మదనపల్లె సమీపంలోని అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురు, శుక్రవారాల్లో అంతర్జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్స్ అండ్ ఆప్టిమైజేషన్ టెక్నికల్ ఫర్ లెర్నింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సెమినార్‌తో మిషన్ లెర్నింగ్ డెటాసైన్స్‌లో పనిచేస్తున్న అకాడమియ, పరిశ్రమలకు చెందిన పరిశోదకులు, ఇంజనీర్లు, మరియు శాస్త్రవేత్తలను, వారి అప్లికేషన్‌లను ఒక్కచోట చేర్చడానికి అంతర్జాతీయ సమావేశం కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ప్రధానంగా తాజా రచనలు, పరిశోదనల ఫలితాలను ప్రదర్శించడానికి ఆర్టిపియల్ ఇంటిలిజెన్స్‌సిస్టమ్స్ పరఫసెల్స్, కాగ్నిటిక్ సైన్స్ సైకాలజి, డేటా అనాలసిస్, ఐఓటిక్‌కు సంబంధించిన సబ్జెక్టులపై ప్రత్యేక సెసన్స్‌లు ఈ కాన్ఫరెన్స్‌లో ఉంటాయని ఆయన తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

కేవి.పల్లె, డిసెంబరు 06 ప్రభాతవార్తః

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య, ఏపీ ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు దొడ్డి సురేష్, మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, అమతపురి చంద్రయ్య, అశోక్‌సామ్రాట్, శేషాద్రి పాల్గొన్నారు.

## శబరిమలైకు బయలుదేరిన అయ్యప్పస్వాములు



రామసముద్రం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం కోసం మండలపరిధిలోని పెద్దకురప్పల్లె పంచాయితీలోని తిరుమలరెడ్డిపల్లె, మట్లవారిపల్లెల్లో అయ్యప్పమాల ధరించిన స్వాములు శబరి మలైకు బయలుదేరారు. గురుస్వాములు నరసింహులు, రెడ్డప్ప అయ్యప్పస్వాములకు ఇరుముడి కట్టి సుమారు 60మంది వరకు బయలుదేరారు. కార్యక్రమంలో స్వాములు ప్రతాప్, మంజునాథ్, ప్రశాంత్, గిరి, నరసింహా, గౌతం, మోహన్ కుమార్, లోకేష్, క్రిపాకర్, చరణ్, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దేశానికి ఆదర్శ ప్రాయుడు

బి.కొత్తకోట, డిసెంబరు 6, ప్రభాతవార్త:

భారతదేశ రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఆదర్శప్రాయుడని భారతీయ అంబేద్కర్ సేవా జిల్లా కార్యదర్శి సింగన్న కొనియాడారు. బుధవారం బి.కొత్తకోటలో 67వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ నిరుపేదలు, అణగారిన వర్గాల సంక్షేమంతో పాటు వారి హక్కుల సాధన కోసంనిరంతరం పోరాటం చేసిన ఆయన చిరస్మరణీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాస్ మండల అధ్యక్షులు పలక వెంకటేష్, తాలూకా అధ్యక్షులు కె.మాధవ, టౌన్ కమిటీ అధ్యక్షులు మణి, వెంకటేష్, గంగాద్రి, దుమ్ము శ్రీనివాసులు, మల్లెల రామాంజనేయులు, తంబళ్లపల్లి తాలూకా అధ్యక్షుడు పోతుపేట రామచంద్ర, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## 19వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:

నగరంలోని 19వ డివిజన్ ఎర్రముక్కపల్లెలో టీడీపీ జనసేన పార్టీల ఆధ్వర్యంలో బుధవారం బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డికి ఘనంగా ప్రజలు స్వాగతం పలికారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, మాధవిరెడ్డిలు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. తెదేపా ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శుద్ధమల్లలో స్వామిత్వ సమావేశం

రామాపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త:



మండలంలోని సుద్దపల్లె పంచాయతీ గ్రామ సచివాలయంలో ఆ గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో స్వామిత్వ గ్రామ సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కమలమ్మ మాట్లాడుతూ గ్రామసభలో స్వామిత్వకు సంబంధించిన గ్రామ కంఠం ఆస్తులను ఆమె సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమానికి ఈవోపార్డీ హాజరై మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో స్వామిత్వ గ్రామసభలు నిర్వహించి గ్రామ కంఠం ఆస్తులకు సంబంధించిన వివరాలను తెలియజేసి వాటిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ ద్వారా మహిళా సంఘాలకు రూ.12కోట్లు

- మేనేజర్ పి.హరినాథ్ గుప్తా



తంబళ్లపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె ఇండియన్ బ్యాంక్ ద్వారా మండలంలోని 485 మహిళా సంఘాలలోని 4800 మంది సభ్యులకు రూ.12కోట్లు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పంపిణీ చేసినట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పి.హరినాథ్ గుప్తా తెలిపారు. బుధవారం ఐకేపీ కార్యాలయంలో ఏటీఎం గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు రుణాలు సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి సహకరించాలన్నారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఇండియన్ బ్యాంక్ లింకేజీ రుణాలు సహకరించారని మహిళా సంఘ సభ్యులు తమ పొదుపు మొత్తాన్ని సైతం రుణాలుగా పొందవచ్చని ఇప్పటికే మండల వ్యాప్తంగా రూ.2.66 కోట్లు టార్గెట్‌కు రూ.60లక్షలు పూర్తి చేశామన్నారు. అలాగే పలు రుణాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, సీసీలు భవానీ శంకర్, ఆదిలక్ష్మి, అంషీరా బేగం, ఎమ్మెస్ ప్రెసిడెంట్ కొటాల కుమారి, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## జయ చంద్ర వికాసం

- టీడీపీ నాయకులతో కలిసిన జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గం మెరుసుకాపు రెడ్ల సంఘ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి గత నాలుగు రోజుల క్రితం తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును కలిసి వచ్చి నేడు తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థిత్వానికి తన పేరు పరిశీలించాలని జయచంద్రారెడ్డి వారిని కోరినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 6 మండలాల్లో దాసిరిపల్లి జయచంద్రారెడ్డికి గణనీయమన బంధువర్గంత పాటు ఇక్కడి ప్రాంత ప్రజల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా సుపరిచితుడు. తన చదువు ముగించుకొని విదేశాలలో వ్యాపారవేత్తగా ఎదిగి ఆర్థికంగా బలపడి తన పుణ్యభూమికి సేవ చేయాలనే ఉద్దేశంతో కంకణం కట్టుకున్నాడు. ఆరు మండలాల్లో ఎవరికి ఏ సమస్య వచ్చినా నేనున్నా అంటూ ఆయన పెద్దన్నగా వ్యవహరించడం విశేషం. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉండి ఆదుకుంటాడని నమ్మకంతో ఆ ప్రాంతాల ప్రజలు ఉన్నారు. ఎలాగైనా ఆయనను ఎమ్మెల్యేగా గెలిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో తంబళ్లపల్లె అభ్యర్థిత్వం కోసం జయచంద్రారెడ్డి పలువురు సూచనల మేరకు చంద్రబాబునాయుడుతో పాటు ఆయన కుమారుడు లోకేష్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## కార్మికుల సమస్యలపై డీపీటీఓకు వినతి



పీలేరు, డిసెంబరు 06 ప్రభాతవార్తః

స్థానిక డిపో పరిదిలోని సమస్యలు, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలపై అన్నమయ్య డీపీటీఓ గారికి జిల్లా కార్యదర్శి పీఎస్‌ఎంరాజు ఆధ్వర్యంలో బుధవారం మెమోరాండమ్ ఇవ్వడం జరిగింది. జిల్లా పరిధిలో కార్మికులు సమస్యలు డిపో స్పేర్, సస్పెన్షన్ యాక్సిడెంట్ కేసులను ఎండీగారిచ్చిన ఆదేశాల మేరకు సానుకూలంగా పరిష్కరించుటకు తగు ఆదేశాలివ్వాలని కోరారు. ఏప్రిల్ 22 నుంచి మంత్లీ ఇన్సెంటివ్ చెల్లింపులు జరగలేదు కావున వెంటనే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. సత్వరమే ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.ఎంటీడబ్ల్యూ యాక్టుకు విరుద్దంగా ఉన్న సర్వీసులను యాక్టుకు అనుగుణంగా మార్చి ప్రయాణికులకు సిబ్బంది భద్రత కల్పించాలి, కేంద్ర కార్యాలయం ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా నందు యూనిట్లలో సిక్ లీవ్‌లకు జీతాలు ఇప్పించాలి, అర్హులైన ఉద్యోగులకు కమిటేషన్ ఇప్పించుటకు తగు ఆదేశాలిప్పించాలి, కేఎంపీఎల్ రాలేదని స్పేడు లాక్‌చేయడం వలన ఉద్యోగులను వేధించడం మానుకోవాలి,సీఎఫ్ఎంఎస్ వచ్చిన తరువాత ఆఫీసు సిబ్బందికి పని భారం పెరిగిందని మానిటరింగ్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు విశ్రాంతి గదులు లేవు, వాటి ఏర్పాటును పరిశీలించాలి తదితర అంశాలపై డీపీటీఓ రాము గారికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వైఎస్ రాములు, జిల్లా అసిస్టెంటు కార్యదర్శులు సుధాకర్, సీపీ నాదం, జిల్లా జాయింట్ కార్యదర్శులు రెడ్డెప్ప, పీవీరమణ, వీపీ నాయుడు, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



పోరుమామిళ్ల, డిసెంబరు 06 ప్రభాతవార్త :

మండలంలో బుధవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి వేణుగోపాలస్వామి గుడి వరకు బి.కోడూరు మండలం రెడ్డివారిపల్లె కోదండ రామస్వామి, కోలాట బృందం వారిచే నిర్వహించిన ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ గ్రామోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

# గ్రామ స్థాయిలో సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం

– ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:

గ్రామ స్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక లక్కిరెడ్డిపల్లె టౌన్ సచివాలయంలో జగనన్న కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి సీఎం గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ దస్తగిరి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మైనార్టీ నాయకులు చాన్‌బాషా, వార్డుమెంబర్ ఖాజా, నాసిర్, అబ్దుల్ నభీ, బాబ్‌జాన్, ఇస్మాయిల్, అన్వర్, సాదత్ సాహెబ్, షామీర్, వైసీపీ నాయకులు శ్రీనివాసులు, రవి, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో రైతు మృతి

కడప క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్త:



చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన నాగరాజరెడ్డి అనే రైతు బుధవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. నాగరాజారెడ్డి బుధవారం ఉదయం పొలంలో మోటారు వేయడానికి వెళ్లిన సమయంలో కరెంటు షాక్ తగిలి మృతి చెందాడు. మృతునికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. సి.కె.దిన్నె ఎస్సై శ్రీనివాసులురెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారన్నారు. నాగరాజారెడ్డి మృతి చెందడంతో ఊటుకూరు గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి.

# కులగణనపై అవగాహన



దువ్వూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త:

ఈనెల 9 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కులగణన కార్యక్రమంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మేరకు సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు కలిసి వారికి కేటాయించిన ఇళ్ల వద్దకు వెళ్లి కులగణన వివరాలు సేకరించాలన్నారు. సర్వే ఫారంలో ఇచ్చిన మేరకు ల్యాప్‌టాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభఉత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాఉ అమలు జరుగుతాయని కావునా జాగ్రత్తగా చేయాలన్నారు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, ఈవోపీఆర్‌డీ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డులు సేవలు ప్రశంసనీయం

రాయచోటి, డిసెంబరు 6, ప్రభాతవార్త:



హోంగార్డుల సేవలు అపూర్వమని వారి సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణారావు అన్నారు. బుధవారం జిల్లాలో అత్యంత వైభవంగా హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన హోంగా ర్డుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోంగార్డుల సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణారావుతో పాటు అదనపు ఎస్పీ డా.రాజ్‌కమల్, రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా, ఏఆ ర్ డీఎస్పీ మహబూబ్‌బాషా, రాయచోటి పట్టణ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, హోంగా ర్డులు, పీఎస్ఓ రిజర్వు ఇన్‌స్పెక్టర్ జావీద్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ అడ్మిన్ పెద్దయ్య, పోలీసు మోటారు వాహనాల అధికారి మహబూబ్ వలీ, ఆర్ఎస్ఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దామంటూ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్థంతిని పట్టణంలో వివిధ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లె సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఛైర్‌పర్సన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట కౌన్సిలర్ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు. ఆర్టీసి బస్టాండు సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా జనసేన పార్టీ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెంగుళూరు రోడ్డులోని కాలనీ గేటు వద్ద అంబేద్కర్ విగ్రహానికి వీసీకే పార్టీ, బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజయభారతిస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సేతు, బురుజు లక్ష్మినారాయణ, నీరుగట్టు రమణ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ నివాళులర్పించారు. బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిజెపి నాయకులు పాల్గొన్నారు. డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మంచాల హరికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితో పాటు వివిద ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

# అరటి పంట నష్టం 3.60 కోట్లు

గత ప్రభుత్వం కంటే ముందే చెల్లిస్తున్న వైసిపి ప్రభుత్వం

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలో గత 2 రోజులుగా కురిసిన భారీ తుఫాను దాటికి రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట, విపిఆర్ కండ్రిక, ఎస్.ఉప్పరపల్లె తదితర ప్రాంతాల్లో భారీ ఎత్తున అరటి పంట నేలమట్టమైన విషయం తెలుసుకున్న అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా మిగతా 4 మండలాల్లో సంబంధిత ఉద్యానశాఖ అధికారులు వేగవంతంగా పంటనష్ట అంచనాన్ని చేస్తున్నారని పంజం తెలిపారు. అయితే గత ప్రభుత్వం తెలుగుదేశం కంటే బేషుగ్గా అంచనాలను తయారు చేసి వేగవంతంగా పంట నష్టాన్ని అంచనా వేసి రైతుల ఖాతాల్లోకి వేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రైతుల సేవకే అంకితభావంతో పని చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రతి రైతు ఇబ్బంది లేకుండా ఇన్‌ఫుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్‌లు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు మండలంలో అరటి రైతులు దాదాపు 469 మంది అరటి పంటను సాగుచేసి పూర్తిస్థాయిలో నష్టపోయినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లె సర్పంచ్ ఆనాల కవితాచెంగల్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఉద్యానశాఖ అధికారి ఎం.భాస్కర్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

రాజంపేట అర్బన్, డిసెంబరు 6 ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు రాజంపేటలో బుధవారం అన్ని పార్టీల నాయకులు, స్థానిక ఆర్ అండ బి బంగ్లా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు, అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు, జనసేన అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ, మాల మహానాడు నేతలు, పలువురు దళిత సంఘం నాయకులు అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కుసుమకుమారి, డాక్టర్ సుధాకర్, దగ్గుపాటి సుబ్రమణ్యం, గన్నే సుబ్బనరసయ్య నాయుడు, అబూబకర్, మందా శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రేవూరి వేణుగోపాల్, పొందూరు కొండయ్యనాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ తుపాకుల అశోక్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.క్రిష్ణయాదవ్,

# పాఠశాలలకు శుభ్రత చేసే పరికరాలు పంపిణీ

రామాపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త:



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పరిశుభ్రత కోసం శుభ్రత చేసే పరికరాలను బుధవారం మండల ఎంఈవోలు రామకృష్ణుడు, జయచంద్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో వర్షాలు పడుతున్న సందర్భంగా పాఠశాలలో గదులను శుభ్రం చేసేందుకు పాఠశాల ఆవరణలోని బాత్‌రూంలో శుభ్రత కోసం బ్లీచింగ్ పౌడర్, యాసిడ్ వంటివి ఆయా పాఠశాలలకు అందించామని తెలిపారు. కస్తూర్బా బాలికల పాఠశాల ఆదర్శ పాఠశాల డా.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆయా పాఠశాలల సిబ్బందికి అందజేశామన్నారు. విద్యార్థుల ఆరోగ్య కొరకు వాటిని ఉపయోగించి పరిశుభ్రత పాటించాలని వారన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసిపి ప్రముఖులు ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ దళిత పీడిత అనగారిన వర్గాలను అభ్యున్నతిలోకి తేవడంలో సాటిరారని ఆయన కొనియాడారు. ముఖ్యంగా భారతదేశ చరిత్రలో అంబేద్కర్ చేసిన సేవలు ఎవరూ మరువరని అన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఆయన జన్మదినాన్ని, వర్ధంతిని విజయవంతంగా ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్, స్టేట్ మైనార్టీ డైరెక్టర్ అబ్దుల్ ముజీబ్, మాజీ జడ్పిటిసి మారెళ్ల రాజేశ్వరి, చందు, వైఎస్ కరిముల్లా, వాటర్‌ప్లాంట్ రాజా, మల్లు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి, బిసి విజిలెన్స్ మానటరింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, కొప్పల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలి
సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య



బద్వేలు అర్బన్, డిసెంబరు 06 ప్రభాతవార్త :

డా॥ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక నెల్లూరు రోడ్‌లోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సంఘమిత్ర సొసైటీ అధ్యక్షులు, ఏపీ దళిత చైతన్య పోరం రాష్ట్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా ఎన్నో పదవులు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అలంకరించి అంటరాని తనం, కులనిర్మూళన కోసం ఎంతగానో కృషి చేసిన మహనీయుడని వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పయనించాలన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా, రాజ్యాంగ శిల్పిగా కొలంబియా విశ్వ విద్యాలయంలో పిహెచ్‌డి, లండన్ విశ్వవిద్యాలయం డిఎస్‌సి డాక్టరేట్ పట్టాను పొందిన గొప్ప వ్యక్తి అని, 1990 లో భారతప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం అందుకున్న మహనీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగ శిల్పిగా ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా, సంఘ సంస్కర్తగా, మహా మేధావిగా విఖ్యాతుడైన డా॥ భీమ్‌రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మృతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శిఖామణి ,ప్రసాద్, ముండ్లపాటి పిచ్చయ్య, జకరయ్య, సుందరయ్యతోపాటు పలువురు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కులగణనపై అవగాహన సమావేశం



చిట్వేలి, డిసెంబరు 6 ప్రభాతవార్త

అందరి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరిచేందుకై ప్రభుత్వం చేపట్టిన కుల గణన విధి విధానాలపై బుధవారం ఎంపిడిఓ శివరామిరెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ సభాభవనంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా ఈ కులగణన విధానాన్ని అమలుపరుస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎలాంటి తప్పులు లేకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఎపిలో ప్రత్యక్ష నగదు బదిలీ పథకాల ద్వారా 2.37 లక్షల కోట్లు 8.22 కోట్ల మంది లబ్దిదారులకు వారి ఖాతాల్లో వేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన కులాల వర్గాలకు సంబంధించి పూర్తి సమాచారం లేకపోవడంతో పథకాల అమల్లో ఇబ్బందిగా మారిందన్నారు. అన్ని కులాలకు సంబంధించిన వివరాలు ప్రభుత్వం దగ్గర ఉండడం వల్ల అందరికి సమానంగా లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఎంపిపి చంద్ర, వైస్ ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, తహశీల్దారు శిరీషా, పంచాయతి కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

– ఎమ్మెల్యే డా॥ సుధ



బద్వేలు అర్బన్, డిసెంబరు 06 ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ ప్రదాత, దేశ పాలన మార్గదర్శకాల విధాత డాక్టర్ బాబా సాహెబ్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ సమాజంలో కుల అసమానతలను పోగొట్టేందుకు డా॥ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అన్నారు. రాజ్యాంగంలో బడుగు, బలహీనవర్గాలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నేడు అందరికీ ఓటు హక్కు కల్పించి దేశ సార్వ భౌమాధికారం కాపాడడంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు పయనించాలన్నారు. అనంతరం సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు రాచపూడి సాయికృష్ణ, యర్రగొల్ల గోపాలస్వామి,మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి , వాకమళ్ల నారాయణరెడ్డి, బంగారు శ్రీనయ్య, సీపీఐ సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య, గొడుగునూరు ప్రతాప్, నారాయణ పంగా చెన్నక్రిష్ణారెడ్డి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, ఎస్సీ సెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ, యద్దారెడ్డి, సింగసాని శివయ్య, అనిల్ కుమార్ రాజు, బిజ్జం రమణ, బండి చెన్నయ్య, సరిటాల మౌలాలి, వైసీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, పాటు పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని, నేడు మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలు ఆయన చలువేనన్నారు.

# ఉర్దూను రెండో అధికారబాషగా ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదే

ముస్లీం మైనారిటీల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి : తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, డిసెంబరు 06 ప్రభాతవార్తః



స్థానిక తెదేపా కార్యాలయంలో ముస్లీం మైనారిటీల అవగాహన సదస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిశోర్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర ముస్లీం మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాఖ్ అహ్మద్, అమీర్‌బాబు, గాజుల ఖాదర్‌బాషాలు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 80 మంది ముస్లీం మైనారిటీల కుటుంబాలపై దాడులు జరిగితే ఎందుకు జరిగాయి అని అడగడానికి సమయం లేని సీఎం పరిపాలన చేసే అర్హత కోల్పోయారన్నారు. ముస్లీం మైనారిటీల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించిన నిధులు దారి మల్లించి రాష్ట్ర ముస్లీం మైనారిటీలకు తీరనిద్రోహం చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దైవ దర్శనాల కోసం హజ్ యాత్రకు వెల్లే వారికి హజ్‌హౌస్‌ల నిర్మాణం, సబ్సిడీలు, దుల్హన్ పథకం అందిస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి వాగ్దానాలు చేసి ముస్లీంల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ నక్క వినయాలు వల్లిస్తున్న జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్న ముస్లీం మైనారిటీల అభివద్ది సంక్షేమం దష్టిలో ఉంచుకుని మైనారిటీ కార్పోరేషన్ బ్యాంకు నుంచి సబ్సిడీ రుణాలు, మహిళలకు కుట్టు మిషన్లు, దుకాన్, మకాన్ లాంటి సంక్షేమ పథకాలుకు శ్రీకారం చుట్టి ఉర్దూను రెండో అధికార బాషగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. 2024 తెదేపా అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే ముస్లీం మైనారిటీల సంక్షేమం కొరకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు, కార్పోరేషన్ కునిధులు కేటాయింపు, వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణతో పాటు వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణతో పాటు వక్ఫ్‌బోర్డు జ్యుడిషియల్ అధికారం అందిస్తూ విజయవాడ, కడప జిల్లాలో తెదేపా హయాంలో ఏర్పాటుచేసిన హజ్ హౌస్‌ల నిర్మాణం పూర్తిచేస్తూ రంజాన్ తోఫా, దుల్హన్ పథకం దుకాన్, మకాన్ లాంటి పథకాలకు పునర్దురణ చేస్తూ పేద ముస్లీంలకు సబ్సిడీ రూపంలో ప్రభుత్వ ఖర్చుతో హజ్‌యాత్రలకు అవకాశం కల్పిస్తూ ప్రత్యేక మేనిఫెస్టో ఏర్పాటుచేసి అన్ని రకాలుగా మైనారిటీలకు చేయూతనిస్తూ ఆర్థికంగా ఆదుకోవమే తెదేపా లక్ష్యమన్నారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న ముస్లీం మైనారిటీల నల్లారి కుటుంబంపై ఉన్న అభిమానం, అనుబంధం మరువలేనిదని మానాన్న కాలం నుంచి కూడా మాకు అండగా చేదోడు, వాదోడుగా ఉండి మాగెలుపుకు కషిచేస్తున్నారని వారి అభివద్ది కోసం మాకుటుంబం కట్టుబడి ఉందని కిశోర్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల రెడ్డిబాషా, షౌఖత్ , బుజ్జు, చాను, ఫైరోజ్ మౌలా, ఇస్మాయిల్, నౌలాక్, ఖాజా , ఆర్షద్, మున్వర్, కలికిరి నిజాముద్దీన్, ఖాదర్‌బాసా, ముస్తఫా హజరత్, గయాజుద్దీన్, షాబుద్దీన్, వాల్మీకిపురం, సయ్యద్‌బాషా, గుర్రంకొండ నౌషాద్, ఇక్బాల్, కలకడ జిలాని, ఇర్ఫాన్, జిరాక్సు అలి, కేవి.పల్లె రెడ్డిబాషా, ముస్లీం మైనారిటీలు, తెదేపా అనుబంద సంఘాలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్రం దృష్టికి కేపీ ఉల్లి రైతుల సమస్య

దువ్వూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త:



మైదుకూరు నియోజకవర్గంలో ఎక్కువగా సాగు చేస్తున్న కేపీ ఉల్లి సమస్యను కేంద్రం దృష్టికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బుధవారం తీసుకెళ్లారు. దువ్వూరు, మైదుకూరు, చాపాడు తదితర మండలాల్లో కేపీ ఉల్లి పంట ఎక్కువగా సాగు చేస్తారు. ఇటీవల ఉల్లి ధర తగ్గిపోవడంతో ఈ ప్రాంత రైతులు కేపీ ఉల్లి పంటను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మైదుకూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్య ఢిల్లీలో ఉండడంతో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఢిల్లీలోని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి శాఖ సెక్రటరీ రోహిత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ పత్రంలో కేపీ ఉల్లికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని ఇక్కడి వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నాఫెడ్ లేక ఎన్‌సీసీఎఫ్ ద్వారా నేరుగా కొనుగోలు చేయాలని కోరారు. కేపీ ఉల్లి రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంతో మైదుకూరులో ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారనే ఉద్దేశంతో రైతులున్నారు.

# ఉపాధి హామీ రైతులకు లబ్ధి చేయడం హర్షనీయం

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



తంబళ్లపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని ప్రతి రైతుకు ఉపాధి హామీ ద్వారా లబ్ధి జరిగే పనులు చేపట్టడంపై ఏపీడీ మధుబాబు ఇచ్చిన సూచన బాగుందని ప్రశంసించారు. బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఏపీడీ మధుబాబుతో సమీక్ష జరిపి ఉపాధి హామీ పనుల ద్వారా స్థానిక రైతులకు వ్యవసాయ పొలాల వద్ద నీటి ప్రవాహ కాలువల నిర్మాణం, భూగర్భ జలాలు పెంపొందించడానికి ఇంకుడు గుంతలు, పురాతన వ్యవసాయ బావుల పునర్నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు పెంపకంతో పాటు సంరక్షణ ముఖ్యంగా 35 రకాల పండ్ల తోటలు పెంపకంతో పాటు రైతులకు ఏ రకమైన మొక్కలు పెంచుకోవడానికైనా అనుమతులు ఇచ్చి ఉపాధి హామీ పనులు చారిత్రాత్మకంగా నిలవాలని సూచించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కరవు ప్రాంతంగా ప్రకటించడంతో స్థానిక కూలీలు వలసలు వెళ్లకుండా పూర్తి స్థాయిలో పని కల్పించి రైతులకు భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే పనులు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఉపాధి హామీ జాబ్ క్యాలెండరును ఆవిష్కరించారు. ఆయన వెంట ఉపాధి హామీ అధికారులు, రైతులు ఉన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

పంజం సుకుమార్‌రెడ్డి



చిట్వేలి, డిసెంబరు 6 ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల వైసిపి కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ మన్నూరు ప్రతాప్‌రెడ్డి, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి వెంకటరాజుపల్లి, కొమ్మనవారిపల్లె గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన అరటి పంట పొలాలను పరిశీలించారు. కన్నీరుతో ఉన్న రైతులకు ధైర్యం చెప్పారు. కోత దశలో అకాలంగా పంటను కోల్పోవడం బాధాకరమని దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. యుద్ధప్రాతిపదికన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించి అందరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారిని ఆసియా, విఆర్ఓ, ఆర్‌బికె సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన పక్కాగా చేపట్టాలి



సంబేపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:

మండలంలో ప్రతి ఇంటికి వెళ్లి కుల గణన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని మండల అధ్యక్షురాలు ఆవుల నాగలక్ష్మీ బుధవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏఎస్ఓ హుసేన్ సాహెబ్ పంచాయతీ సెక్రటరీలు సచివాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలను చేశారు. 9వ తేదీ నుంచి 18 లోపు పూర్తి చేయాలన్నారు. వాలంటరీల ద్వారా ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలతో పాటు భూముల పశుసంపద వివరాలను నమోదు చేస్తూ బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సావిత్రి, ఎంపీడీవో నరసింహులు, ఎంపీటీసీ శ్రీధర్‌రెడ్డి, వసంత శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - RAJAMPET
(AUTONOMOUS)
Estd.1998
AITS
New Boyanapalli, RAJAMPET, Annamayya Dist. A.P
Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapuramu
Accredited by NBA & NAAC. Web: www.aitsrajampet.ac.in

MCA, MBA & MBA(BA) Category-B and SPOT ADMISSIONS 2023-24

Eligible candidates for admission into 1st year MCA, MBA & MBA (Business Analytics) courses who have not taken admission in any college can attend Category-B & Spot Admissions at 10.00 a.m. on 08-12-2023 at the Institute premises with all original documents for filling-up the vacant seats as given below.
The rule of reservation will be followed for converting the reserved vacancies, if candidates of specific category are not available.
Note: Students joining under spot admissions will not be eligible for fee reimbursement.
Ph: 9848998641 / 9948661275. PRINCIPAL